www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 సోమవారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 18, మార్చి 2024

సంపుటి: 5 సంచిక: 298, పేజీలు: 12, వెల: రూ.5/-

బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు
కావలెను
తెలంగాణ రాష్ట్రంలో వెలుతురు తెలుగు దిన పత్రిక,
యందు పని చేయుటకు బ్యూరోలు,
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
86398 40328
రంగారెడ్డి, వికారబాద్, మేడ్చల్, హైదరాబాద్, నల్లగోండ,
సూర్యపేట, యాదాద్రి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట.
జిల్లా కేంద్రాల్లో ఉండి పనిచేసేవారికి ప్రాధాన్యత

## వంద రోజులు పూర్తిగా పాలనకే..

# ఇక నా రాజకీయం చూపిస్తా...

**కుట్రలను తిప్పికొట్టాలంటే కఠినమైన నిర్ణయాలు తప్పవు**

**విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్ ఇచ్చిన నోటీసు సరికాదు**

**కేసీఆర్ నాటిన గంజాయి మొక్కలను ఏరిపారేస్తున్నాం**

**ఈఆర్‌సీ చైర్మన్ ఇంటి పేరు తన్నీరు**

**ఉన్నంత మాత్రాన.. ఆయన పన్నీరు అనుకోవద్దు**

**కేసీఆర్, నిజాం ఇద్దరి తీరు ఒక్కటే.. పేర్లు మాత్రమే వేరు**

**రాష్ట్ర ప్రజలపై రూ.9 లక్షల కోట్ల అప్పుల కుంపటి పెట్టారు**

**ప్రవీణ్‌కు టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఇస్తామన్నా అంగీకరించలే**

**జీఎస్టీ రాబడి పెరుగుతోంది.. సంక్షేమానికి ఖర్చు చేస్తం**

**గ్రేటర్‌లో 4 సహా 14కు పైగా ఎంపీ సీట్లు గెలుస్తాం**

**టీయూడబ్ల్యూజే 'మీట్ ది మీడియా'లో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, (వెలుతురు): పార్టీ ఫిరాయింపులకు తాము కూడా గేట్లు ఎత్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఒక సిటింగ్ ఎమ్మెల్యే, సిటింగ్ ఎంపీ గేటు తెరుచుకొని వచ్చేశారని, అవతలి వైపు ఖాళీ అయ్యేదాకా ఇలాగే ఉంటుందని అన్నారు. వంద రోజులు మంచి పరిపాలన అందించామని, ఎవరొచ్చినా చేరికల దాకా పోకుండా పరిపాలనకే పరిమితమయ్యామని చెప్పారు. కానీ, ప్రతిరోజూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రభుత్వాన్ని పడగొడతామంటూ కుట్రలు చేస్తున్నారని, ఆ కుట్రలను తిప్పి కొట్టాలంటే కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఆదివారం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'వంద రోజుల ప్రజాపాలన.. మీట్ ది మీడియా' కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. "ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి పారదర్శకంగా పనిచేసే అవకాశం ఇవ్వకుండా.. కేసీఆర్ నుంచి మొదలుకొని కడియం శ్రీహరి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రకటనలు చేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికలు పూర్తికాగానే ఆపరేషన్ మొదలుపెడతామని బహిరంగంగా అంటున్నారు. ఇది దేనికి సంకేతం? ఈ వంద రోజుల్లో మేం ఎక్కడైనా ఫిరాయింపులను ప్రోత్సహించామా? రాజకీయ ప్రయోజనాలు ఆశించామా? వాళ్లిద్దరూ (బీఆర్ఎస్, బీజేపీ) ఒకే లైన్‌లో మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని పడగొడతామంటే చూసుకుంటూ కూర్చుంటామా? నేను ఇదివరకే చెప్పిన. తారీఖు మీరే చెప్పండి.. చూసుకుందామని. అందుకే ఈరోజు మొదలుపెట్టిన. నిన్న కోడ్ రానంతవరకు ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించిన. ఇప్పుడు ఎన్నికల నగారా మోగినందున.. ఎన్నికల రూపం చూపిస్తా. ఈ రోజు నుంచి పీసీసీ అధ్యక్షుడిగా పని మొదలుపెట్టిన. ఒక గంటలో మీ దృష్టికి వస్తది" అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారు. ఔటర్ రింగురోడ్డు లోపలి వైపు ఉన్న సిటీ మొత్తాన్ని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోకి తీసుకొస్తామని, ఔటర్ నుంచి రీజినల్ రింగురోడ్డు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకొస్తామని తెలిపారు. రీజినల్ రింగు రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా పరిగణించి అభివృద్ధి చేస్తామని వివరించారు. వైబ్రెంట్ తెలంగాణ-2050 సాధనే లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేస్తామని ప్రకటించారు.

**నిజాం నవాబు, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే..**

"భారతదేశ చరిత్రలో 1948 సెప్టెంబరు 17వ తేదీకి ఎలాంటి ప్రత్యేకత ఉందో.. తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబరు 3వ తేదీకి కూడా అంతే ప్రత్యేకత ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. "ఏడు తరాలపాటు తన రాచరికాన్ని, ఆధిపత్యాన్ని ప్రజలమీద రుద్ది, స్వేచ్ఛాయుత వాతావరణం లేకుండా పెత్తనం చేసిన నిజాం ప్రభుత్వం సాయుధ రైతాంగ పోరాటానికి



తలొగ్గి సెప్టెంబరు 17న ఎలా కూలిపోయిందో.. కేసీఆర్ ప్రభుత్వం కూడా డిసెంబరు మూడో తేదీన అలాగే కూలిపోయింది. నిజాంసాగర్ ప్రాజెక్టు, నిజాం కాలేజీ, నిజాం హాస్పిటల్, ఉస్మానియా యూనివర్సిటీ, ఉస్మానియా హాస్పిటల్ తానే కట్టానని, తెలంగాణ ప్రజలకు కావాల్సినవన్నీ ఇచ్చానని, సంక్షేమం- అభివృద్ధి తానే చేశానని, వారసత్వంగా ప్రజలు బానిసలుగా ఉండాలని, వెట్టిచాకిరి చేయాలని, ఎనిమిదో తరం కూడా తన వారసులే ఏలుతారని ఏడో నిజాం ప్రభువు కోరుకున్నడు. కానీ, ఈ ప్రాంత ప్రజలు అంగీకరించలేదు. కట్టుబానిసత్వం, వెట్టిచాకిరి, హరించిన స్వేచ్ఛ ముందు ఏమిచ్చినా తక్కువేనని భావించి.. కమ్యూనిస్టులు, ఎర్రజెండా నీడలో వేలాది మంది రైతులు ప్రాణత్యాగాల ్చేసి, పోరాటాలు చేసి నిజాం నిరంకుశత్వం నుంచి విముక్తి కలిగించారు. అలాగే.. 2014 జూన్ రెండో తేదీన ఏర్పడిన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైన కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూడా.. కాళేశ్వరం కట్టానని, కల్యాణలక్ష్మి ఇచ్చానని, సచివాలయం కట్టానని, ప్రగతిభవన్ నిర్మించుకున్నానని అధికార గర్వంతో విర్రవీగి.. తన వారసత్వాన్ని తెలంగాణ ప్రజల నెత్తిమీద రుద్దటానికి, కట్టుబానిసలుగా మార్చటానికి ప్రయత్నించారు. ఆనాడు ఖాసీం రిజ్వీని అడ్డుపెట్టుకొని నిజాం నవాబు ఎలాంటి దారుణాలకు ఒడిగట్టాడో.. కేసీఆర్ కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రభాకర్‌రావు అనే ఖాసీం రిజ్వీని అడ్డం పెట్టుకొని ప్రజల ఛీత్కారానికి గురయ్యారు. విజ్ఞులైన తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ఎన్నికల్లో అంతమొందించారు. నూటికి నూరుశాతం ఇద్దరిలో సారూప్యత ఉంది. కేసీఆర్- నిజాం.. పేర్లు మాత్రమే వేరు. విధానాలు, ఆలోచనలు ఇద్దరివీ ఒక్కటే" అని రేవంత్ అన్నారు.

**సాంస్కృతిక, సంక్షేమ, పరిపాలనా విధానాలు**

సహజసిద్ధంగా, వారసత్వంగా ఏర్పడిన సంస్కృతిపై దాడిచేసి కొత్త సంస్కృతిని నెలకొల్పాలనే ధోరణిలో నియంతృత్వ పాలకులు గతంలో కొందరు ఉండేవారని సీఎం రేవంత్ తెలిపారు. కేసీఆర్ కూడా అదే తరహాలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాలగర్భంలో కలిపేశారని ఆరోపించారు. "ఉద్యమంలో టీజీ ఉంటే తెలంగాణ వచ్చాక కేసీఆర్ టీఎసను తీసుకొచ్చారు. తెలంగాణ తల్లి అంటే.. ఆయన కుటుంబ సభ్యురాలి మాదిరిగానే ఉండాలనే విధానాన్ని అమలు చేసి సంస్కృతిపై దాడి చేశారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర ఏర్పాటు తర్వాత నిషే?ధించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాచరికపు పోకడలు, జమీందారీ విధానాలనే కేసీఆర్ పొందుపరిచారు. కొందరు కవులు, కళాకారులను తన గడీలో బంధించి దొరగారి భుజకీర్తులను శ్లాఘించుకున్నారు. అందుకే టీఎసకు బదులుగా టీజీని తీసుకొచ్చినం! జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించాం. ముఖ్యమంత్రి సహా మంత్రులంతా ప్రజలకు అందుబాటులో ఉంటున్నం. సంక్షేమం, అభివృద్ధిని కూడా పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్నాం" అని రేవంత్ వివరించారు.

**రాష్ట్రంపై రూ.9 లక్షల కోట్ల అప్పుల కుంపటి..**

పౌరసరఫరాల సంస్థలో రూ.60 వేల కోట్ల అప్పులున్నాయని, విద్యుత్తు సంస్థలపై రూ.81 వేల కోట్ల అప్పు ఉందని, మరో రూ.20-25 వేల కోట్ల మొండి బకాయిలు ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. అన్ని లెక్కలూ తీస్తే స్థూలంగా రూ.9 లక్షల కోట్ల అప్పుల కుంపటి రాష్ట్ర ప్రజలపై ఉందని వెల్లడించారు. "2014 జూన్ 2న తెలంగాణ ఏర్పడినప్పుడు.. ఈ రాష్ట్రం ఏడాదికి చెల్లించాల్సిన అప్పు రూ.6 వేల కోట్లు ఉండేది. మొన్న 2023 డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు లెక్క చూస్తే.. ఏడాదికి రూ.64 వేల కోట్ల అప్పు చెల్లించాల్సి వస్తోంది. ఇప్పుడది రూ.70 వేల కోట్లకు పెరిగింది. 600 శాతం అప్పులు చెల్లించే పరిస్థితి కేసీఆర్ కల్పించారు. ప్రతి నెలా జీతభత్యాలు, పెన్షన్లు, ప్రభుత్వ నిర్వహణ కోసం అన్నీ కలిపి ఏటా రూ.1.20 లక్షల కోట్లు మార్చి నెలాఖరుకు వెచ్చించాల్సి ఉంటుంది. ప్రతి నెలా తక్కువలో తక్కువగా రూ.11 వేల కోట్లు అవసరమవుతున్నాయి. ఆర్థిక నిబద్ధతతో పనిచేస్తున్నాం" అని అన్నారు.

**నీ ఇంటిపేరు తన్నీరు ఉన్నంత మాత్రాన.. నీవు పన్నీరు కాదు!**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చాలా విభాగాల్లో విష పురుగులు, గంజాయి మొక్కలను నాటారని, ఆ గంజాయి మొక్కలు పరిమళాలు వెదజల్లుతూనే ఉన్నాయని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. "విద్యుత్తు సంస్థలకు ముందుగా సబ్సిడీ చెల్లించిన తర్వాతే.. జీరో బిల్లులు ఇవ్వాలని తెలంగాణ విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది. ఆ మేధావిని నేను అడుగుతున్నా. ఇన్ని రోజులు ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇస్తే.. ఏ రోజైనా ఇలాంటి ఆదేశం ఇచ్చావా? నీ జాతి బుద్ధి ఇంకా పోనిచ్చుకోవడంలేదు. నీ ఇంటిపేరు తన్నీరు ఉన్నంత మాత్రాన.. నీవు పన్నీరు అనుకుంటున్నావా? కేసీఆర్ ప్రభుత్వం 40 వేల కోట్ల విద్యుత్తు సబ్సిడీలకు బొక్క పెడితే ఈ తన్నీరు (ఈఆర్‌సీ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు) కళ్లకు కనిపించలేదా? తన్నీరూ.. గుర్తుపెట్టుకో! నీవు కూడా ఎక్కువసేపు ఆ కుర్చీలో కూర్చోలేవు. యథాలాపంగా ఉన్నప్పుడు వేటు వేద్దామనుకుంటున్నావేమో! అలా కుదరదు. అందుకే ఈ గంజాయి మొక్కలను ఏరిపారేస్తున్నా. పేదలకు గృహజ్యోతి జీరో బిల్లు పథకాన్ని అమలు చేయటానికి, ఉచిత్ విద్యుత్తు అమలు చేయటానికి ఎవరు అడ్డొచ్చినా.. అడ్డం తొలగించుకొని ముందుకెళ్తాం" అని సీఎం ప్రకటించారు.



## కమలం గూటికి
# అరూరి రమేశ్

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలోకి**

**వరంగల్ ఎంపీ అభ్యర్థిగా..?**

హైదరాబాద్, (వెలుతురు): వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు అరూరి రమేశ్ బీజేపీలో చేరారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. రమేశ్ బీజేపీలో చేరడంతో ఇన్ని రోజులు పార్టీ మార్పుపై కొనసాగిన హైడ్రామాకు తెర పడింది. అరూరితో పాటు సుమారు 500 మంది కార్యకర్తలు బీజేపీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన అరూరి ఓడిపోయారు. తర్వాత వరంగల్ ఎంపీ స్థానంపై ఆయన ఆశలు పెట్టుకున్న ఆయన బీజేపీ వైపు మొగ్గుచూపారు. బీజేపీ అధినాయకత్వం కూడా ఆయన రాకను స్వాగతించింది. వరంగల్ లోక్‌సభ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీకి గ్రీన్‌సిగ్నల్ కూడా ఇచ్చింది.

బీజేపీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్న అరూరి.. ఈ నెల 13న విలేకరుల సమావేశంలో ఆ విషయాన్ని ప్రకటించేందుకు సిద్ధమవుతుండగా అనూహ్యంగా బీఆర్ఎస్ నాయకులు ఆయన ఇంటికి వచ్చి బీజేపీలో చేరవద్దని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ససేమిరా అనడంతో ఆయనను బలవంతంగా కారులో ఎక్కించుకొని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లారు. కేసీఆర్ సైతం అరూరిని బుజ్జగించే ప్రయత్నం చేశారు. వరంగల్ లోక్‌సభ నుంచి పోటీకి అవకాశం ఇస్తామని చెప్పారు. అయితే, దానికి ఆరూరి అంగీకరించలేదు. తాను పార్టీలోనే ఉంటానని ఆ రోజు ఆయన ప్రకటించారు. అయితే, అరూరి అడుగులు బీజేపీ వైపే పడుతున్నాయని వార్తలు వచ్చాయి. ఆదివారం ఆయన కాషాయ కండువా కప్పుకోవడంతో కొద్ది రోజులుగా కొనసాగుతున్న సస్పెన్షన్‌కు తెరపడింది. ఈ సందర్భంగా రమేశ్ మీడియాతో మాట్లాడారు. దేశంలో అన్ని వర్గాల అభివృద్ధితో పాటు 30 ఏళ్ల పోరాటం తర్వాత మోదీ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ దిశగా అడుగులు పడుతున్నాయని.. అందుకే తాను బీజేపీలో చేరానని తెలిపారు.


# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

**ఉదయం 9.30 గంటల నుంచి మ.12.30 గంటల వరకు పరీక్షలు : రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు**

హైదరాబాద్, (వెలుతురు): రాష్ట్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం(మార్చి 18) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. ఉదయం 9.35 గంటల వరకు విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరు. పదవ తరగతి పరీక్షలకు 11,469 పాఠశాలల నుంచి మొత్తం 5,08,385 మంది విద్యార్థులు హాజరవుతుండగా, అందులో బాలురు 2,57,952 మంది, బాలికలు 2,50,433 మంది ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు 2676 ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, 2676 డిపార్ట్‌మెంటల్ అధికారాలను, 30 వేల మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. పది పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 144 ఫ్లైయింగ్ స్కాడ్‌లను నియమించారు. అలాగే విద్యార్థులు ఇబ్బంది పడకుండా బస్సులు నడపాలని ఆర్‌టిసిని విద్యాశాఖ కోరింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్ష జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా అధికారులు చర్యలు చర్యలు తీసుకున్నారు.

**ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం**

పదో తరగతి పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరా



లకు అనుమతి ఉండదు. పరీక్ష విధుల్లో ఉండే అధికారులు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది ఎవరూ సెల్‌ఫోన్లు వాడకూడదని అధికారులు తెలిపారు. పది పరీక్ష విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ఫొటో ఐడెంటి కార్డు ధరించాలి. పరీక్షల విధులు నిర్వహించే సిబ్బందిని పరీక్ష ముగిసే వరకు బయటకి వెళ్లేందుకు అనుమతించరు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ సబంధించిన ఎటువంటి పరికరాలు పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదని తెలిపారు.

**పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు**

ప్రతి పరీక్షా కేంద్రంలోని ఛీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.


# ఖబర్దార్ సిఎం రేవంత్ ఒళ్లు దగ్గర పెట్టుకో!

**ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని హెచ్చరించిన ఈటెల**

**వ్యాపారులను బెదిరించిన వసూళ్ల చిట్టా రికార్డ్ అవుతుంది**

**సిఎం పదవి చేపట్టిన నెలరోజుల్లో రెండు నాల్కల ధోరణి**

హైదరాబాద్, (వెలుతురు): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని, ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, ఖబర్దార్ అంటూ మల్కాజిగిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ హెచ్చరించారు. వ్యాపారస్తులను బెదిరింపులకు గురి చేసిన వసూళ్ల చిట్టా రికార్డ్ అవుతుందన్నారు. నడమంత్రపు సిరిలాగా ముఖ్యమంత్రి పదవి వచ్చిన రేవంత్ నెల రోజుల్లో రెండు నాల్కల ధోరణితో మాట్లాడుతున్నారని. ప్రధాని మోడీ మా పెద్దన్న, ఆయన ఆశీర్వాదం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫ్లై ఓవర్ కోసం 175 ఎకరాల రక్షణ రంగ భూమిని కేటాయించారని చెప్పిన సిఎం మళ్లీ మోడీని విమర్శించడం చూస్తే మాజీ సిఎం కెసిఆర్ బాటలో నడుస్తున్నారని మండిపడ్డారు. నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. కెసిఆర్ ఫోన్ టాపింగ్ చేస్తున్నారని విమర్శించిన రేవంత్‌రెడ్డి కూడా ఫోన్ టాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అప్రజాస్వామికం వ్యవహరిస్తే ఖబర్ధార్ అంటూ...పిల్లి కళ్ళు మూసుకొని పాలుతాగినట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పార్టీ నిధులు పంపించడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తులను ఎంత వేధిస్తున్నది, ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నది రికార్డ్ అవుతుందని స్పష్టత ఇచ్చారు. ఒక్క రాష్ట్రంలో ఉండి తానే అనుకుంటున్నావని, నిన్ను వీక్షించే వారు కూడా ఉన్నారని మర్చిపోకు అని రేవంత్‌కు చురకలు వేశారు. మల్కాజిగిరిలో ఎవరు వచ్చినా, ఎంత ఖర్చుపెట్టిన బిజెపి గెలుస్తుందని, అక్కడి ప్రజల ఆశీర్వాదం తమకే ఉంటుందని ధీమా -వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఏనాడు అలవికాని హామీలు ఇవ్వలేదని, దేశ చరిత్రలో ఎక్కడా లేనన్ని హామీలు ఇక్కడ కాంగ్రెస్ ఇచ్చిందని విమర్శలు చేశారు. మా పాలన నచ్చితే 370 సీట్లు ఇవ్వాలని, ఎన్‌డిఏ కూటమికి 400 సీట్లు ఇవ్వాలని మోడీ కోరుతున్నారని పేర్కొన్నారు.






## అక్రమంగా ఈసుక తరిలిస్తున్న వారిపై కేసు నమోదు

**రాజగోపాల్ పెట్ ఏఎస్ఐ శ్రీనివాస్**

నంగునూరు మండలం వెలుతురు మార్చి17: ఆదివారం సాయంత్రం నంగునూరు మండలం అక్కేనపల్లీ గ్రామానికి చెందిన ఎటువంటి అనుమతులు లేకుండా ఓక ట్రాక్టర్ అక్రమంగా ఇసుక తరలిస్తుందనీ సమాచారం మేరకు రాజగోపాల్ పెట్ ఏఎస్ఐ శ్రీనివాస్ అక్కెనపల్లీ గ్రామ పెద్ద వాగులకు వెళ్లి సుకినే సాయికిరణ్ s/o నాగయ్య r/o అక్కేనపల్లి ట్రాక్టర్ పట్టుకొని కేస్ నమోదు చేయనైనది అని రాజగోపాల్ పెట్ ASI శ్రీనివాస్ గౌడ్ తెల్పినరు

## కిష్టాయిపల్లిలో గాలిపోచమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న కాట సుధాశ్రీనివాస్ గౌడ్

జిన్నారం మండలం వెలుతురు మార్చి 17: జిన్నారం మండలం కిష్టాయిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గాలి పోచమ్మ జాతర 14వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సుధా గారిని ఘనంగా సన్మానించారు.



GeneralNEWS




## రెండు బెల్ట్ షాపులపై మెరుపు దాడి

### 20వేల విలువగల మద్యం పట్టివేత, ఇద్దరి అరెస్ట్

**వెలుతురు తూప్రాన్, మార్చి, 17:**
అక్రమ మద్యం కల్గి ఉన్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం తూప్రాన్ మండలం యావాపుర్ లో రెండు బెల్ట్ షాపు లపై మెరుపు దాడి చేసి దాదాపు 20 వేల రూపాయలు విలువ చేసే బిరు,విస్కీ బాటిల్ల ను సీజ్ చేసి నిర్వాహకులు సురేందర్ రెడ్డి, నాగరాజు లను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్ ఐ జి. శివానందం తెలిపారు.





## భానూర్ గ్రామంలో ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మరియు శ్రీశ్రీశ్రీ కొండ పోచమ్మ అమ్మ వార్ల 24వ వార్షిక కళ్యాణ మహోత్సవం

### దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు వెలుతురు మార్చి 17:**
పటాన్ చెరు మండలం భానూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మరియు శ్రీశ్రీశ్రీ కొండ పోచమ్మ అమ్మ వార్ల 24వ కళ్యాణ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సుధా గారిని ఘనంగా సన్మానించారు.

## పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలో వివిధ కాలనీలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న బూర నర్సయ్య గౌడ్

**వెలుతురు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం:**
ఆదివారం రోజున పేద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలో వివిధ కాలనీలు పల్లవి ఇందు అరణ్య, తిరుమల రెసిడెన్సి నగర్, హనుమాన్ నగర్ రాఘవేంద్ర కాలనీ,



రాఘవేంద్ర కాలనీ, లక్ష్మీ గణపతి కాలనీ ,శ్రీ రామ కాలనీ, తిరుమల మోడల్స్, వివిస్వీఎస్ హోమ్స్ కాలనీ, ఏఎస్ఎస్ కాలనీ,జీవీఆర్ కాలనీ వారూ అందరూ కలసి అల్పాహార ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

## మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలసిన బొడిగె రమాదేవి గౌడ్

**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 17:**
భువనగిరి పార్లమెంట్ మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలసిన బొడిగె రమాదేవి రవీందర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు, ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బిజెపి నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.









# ఆదర్శ శిఖరం కుసుమ ధర్మన్న

### కుసుమధర్మన్న సాహితీ పురస్కారం తరపట్ల సత్యనారాయణ

**హైదరాబాద్ వెలుతురు మార్చి 17:**
ఆదివారం కుసుమ ధర్మన్న జయంతి సందర్భంగా కుసుమధర్మన్న కళాపీఠం మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్ర వరంలో కుసుమ ధర్మన్న గారి జయంతి 125వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి కే పద్మరాజు హాజరయ్యారు

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కుసుమ ధర్మన్న ఆదర్శ శిఖరం ఆయన కొందరు వాడు కాదు అందరివాడు అని ఆయనఈ రాజమండ్రిలో తిరిగాడిన వ్యక్తి ఆంధ్ర దేశానికి అంబేద్కర్ ని పరిచయం చేసిన గొప్ప మహనీయుడు మాత్మ గాంధీ లాంటి పెద్ద వ్యక్తులను తన ఇంటికి పిలుచుకొని మనుషులందరిని సమానంగా చూడాలని గాంధీకి చెప్పిన మహనీయుడు కుసుమధర్మన్న అయినా వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమానికి సభా దక్షిత వహించిన ఆర్ట్స్ అండ్ సైన్స్ జ్యోతిర్మయి మాట్లాడుతూ దళిత కవిత్వంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు నేటి కాలంలో కూడా కులంతో ఇంకా పట్టిపీడిస్తున్నారని ఇంత ఆధునిక యుగంలో కి వచ్చిన కూడామనిషిని కులంతో చూస్తున్నారు అని ఆమె పలికారు విశ్వవిద్యాలయ రిజిస్టర్ సుధాకర్ మాట్లాడుతూ కుసుమ ధర్మన్న అంబేద్కర్ గారి ఆశయాలను కుసుమ ధర్మన్న ఆచరణ చేసి చూపించాడు అంబేద్కర్ ఆశయాలను ప్రజలలో తీసుకురావాలని పత్రికను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి ధర్మాన కుసుమ ధర్మాన్న కళా పీఠం అధ్యక్షురాలు డాక్టర్ రాధాకుసుమ మాట్లాడుతూ కుసుమ ధర్మన్న గారి ఆశయం నెరవేర్చాలని ఆశయంతో ఈ కళా పిఠాన్ని ఏర్పాటు చేశాము ఆయన ఏ ఉద్దేశంతో ప్రజలలోకి వచ్చి ప్రజలను చైతన్యవంతం చేసిండో అదే ఉద్దేశంతో ఈ సంస్థ పని చేస్తుందని ఆమె అన్నారు.

రాజమండ్రిలో నన్నయ్య విశ్వవిద్యాలయంలో జాతీయ సదస్సు జరగడం చాలా సంతోషం అన్నారు కుసుమ ధర్మన్న పుట్టి పెరిగిన గడ్డలో 125 వ జయంతి జరగడం నా అదృష్టంగా భావిస్తున్నా ఆమె వివరించారు ఈ రాజమండ్రి పరిసరాలలో ఆయన విగ్రహం లేకపోవడం కొంచెం బాధ అనిపిస్తుంది అందరం కలిసి వచ్చే సంవత్సరానికల్లా ఆయన విగ్రహాన్ని రాజమండ్రిలో ప్రతిష్టించాలని ఆమె కోరారు అన్నయ్య విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖలో పనిచేస్తున్న డాక్టర్ తరపట్ల సత్యనారాయణ గారికి కుసుమ ధర్మన్న కళాపీఠం సాహితీ పురస్కారం ఇవ్వడం జరిగింది పదివేల ఒక వంద 16 రూపాయలు శాలువా మెంటతో ఘనంగా సత్కరించడం జరిగింది తెరపట్ల సత్యనారాయణ మాట్లా డుతూ ఈ సాహితీ పురస్కారం లభించడం చాలా సంతోషం ఈ జన్మకు ఇది చాలు అని ఆయన అన్నారు ముఖ్యంగా 40 మంది అధ్యాపకులు కుసుమ ధర్మన్న గారి పేరు మీద పత్ర సమర్పణాలన్నీ ఒక పుస్తక రూపంలో తీయడం జరిగింది ఈ పుస్తకాన్ని అన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆవిష్కరణ చేయడం జరిగింది. సుమారుగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు,రచయితలు కవిసమ్మలనంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు నాగార్జున విశ్వవిద్యాలయం నుండి రెక్టార్ ప్రసాదమూర్తి మద్రాసు దేవాలయం నుండి తెలుగు శాఖ అధిపతి శంకర్ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ వెంకటస్వామి డాక్టర్ ర్యాలీ శ్రీనివాస్ కందుకూరు వీరేశలింగం కళాశాల నుండి సంజీవరావు నన్నయ తెలుగు విశ్వవిద్యాలయం నుండి అధ్యాపకులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేశారు.

కార్యక్రమానికి వందనసమర్పణ కుసుమ ధర్మన్న కళాపీఠం సెక్రెటరీ బడేసాబ్ మాట్లాడుతూ జాతీయ సభను ముగింపు చేశారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్ష వ్రాసి ఉజ్వల భవిష్యత్తు నిర్మించండి

### పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

### 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు శుభాశీస్సులు : బుడ్డస్వర్ణలత-భాగ్యరాజ్

**వెలుతురు చందాయిపేట, చేగుంట, మెదక్ జిల్లా. మార్చి 17:**
మార్చి 18 సోమవారం నుండి ప్రారంభం అయ్యే పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు తాజామాజీ బుడ్డ స్వర్ణలత-భాగ్యరాజ్ శుభాశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నా. చందాయిపేట గ్రామంలోని విద్యార్థులు కూడా కష్ట పడి చదివారు. మీ కష్టం వృధా కాదు. మీ భవిష్యత్తు పునాది పదవ తరగతే అని ఇష్టపడి ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయండి అని పిలుపునిచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించి చందాయిపేటలో 100శాతం ఉత్తిర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అమ్మ నాన్నల ఆశయాలను నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. మీ నుంచి, మీ తల్లిదండ్రుల నుంచి విశేషమైన స్పందన రావడం నాకు ఆనందాన్ని కలిగించింది. మంచి మార్కులు రావాలని కోరుకుంటూ ఏకాగ్రత తో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరుతూ శుభాశీస్సులు అందిస్తూ "అల్ ది బెస్ట్" అంటూ చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు విద్యార్థులను మనః స్ఫూర్తిగా దీవించారు.





## అట్టహాసంగా వల్లేరు రాయల్ ఓక్స్ డెవలపర్స్ నూతన ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం

**జహీరాబాద్, 17 ఫిబ్రవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సమీపంలో గల బీదర్ వెళ్లే మార్గంలో కొత్తూర్ (B) వద్ద వల్లేరు రాయల్ ఓక్స్ డెవలపర్స్ వారు 15.ఎకరాలలో డీటీసీపీ అనుమతులతో కూడిన నూతన ప్రాజెక్ట్ తలపెట్టారు. అధినేత వెల్లూరు గిరీష్, ఓనర్స్ ముహమ్మద్ నదీమ్ మరియు వాజీద్ హఖని లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాజెక్ట్ యొక్క లోగు, వఊచర్ ను లాంచనంగా ప్రారంభించారు. రాయల్ ఓక్స్ డౌలపర్స్ అధినేత మీడియాతో మాట్లాడుతూ జహీరాబాద్ లాంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఈ రోజు ప్రాజెక్టును ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. మా ప్రాజెక్టులో ప్లాట్లు కొన్న కొనుగులుదారులకు అనతికాలంలోనే పెట్టిన పెట్టుబడులకు రెండంతలు లాభలు రావడం గ్యారెంటీ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 24 ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేసుకొన్నామని తెలిపారు. డెవలపర్స్ ప్రారంభోత్సవం రోజున ప్లాట్లు 1 లక్ష రూపాయలు డిపాజిట్ చేసిన వారికి 5 గ్రాముల బంగారాని బహుమతిగా ఇస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అనంతరం వెంచర్ ఓనర్ ముహమ్మద్ నదీమ్ మాట్లాడుతూ రాయల్ ఓక్స్ వారితో మేము జహీరాబాద్ ప్రాంతంలో ఈ ప్రాజెక్ట్ తో కలిసి పని చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లేరు ఓక్స్ డెవలపర్స్ సిబ్బంది, పెట్టుబడుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మెదక్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుని మర్యాద పూర్వకంగా కలసిన బండారి మీనాక్షి గౌడ్, టీ మేఘనారెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 17:**
ఆదివారం రోజున మెదక్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన టైగర్ రఘు నందన్ రావు అన్నగారిని హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శిలు బండారి మీనాక్షి గౌడ్, టీ మేఘనా రెడ్డి

## బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరిని మర్యాద పూర్వకంగా కలసిన మీనాక్షి గౌడ్, మేఘనా రెడ్డి

**సంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 17:**
నాపై నమ్మకంతో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాధ్యత





ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి గారికి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి గారికి నాకు సపోర్ట్ చేసిన బిజెపి జిల్లా నాయకులకు పేరు పేరునా శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు మీ మీనాక్షి గౌడ్, మేఘనా రెడ్డి

## కిష్టారెడ్డిపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**అమీన్ పూర్ వెలుతురు మార్చి 17:**
అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామంలోని దుర్గానగర్ కాలనీలో పద్మ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్టింగ్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్





# ప్రీతమ్‌కి పంగా రాజు శుభాకాంక్షలు.

**మేడిపల్లి, వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన టిపిసిసి ఎస్సీ సెల్ ఛైర్మన్ నాగరిగారి ప్రీతమ్ నియమకంపట్ల పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగా రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రీతమ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది వెరీ బెస్ట్

## తుంగతుర్తి రవి,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**మేడిపల్లి: వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపటినుండి ( మార్చి18) 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి 10వ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.సరైన ప్రణాళికలు రూపొందించుకొని, విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షల సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి ముందే పరీక్షా హాళ్లకు చేరుకునే విధంగా పక్క ప్రణాళిక చేసుకోవాలని తుంగతుర్తి రవి విద్యార్థులకు సూచించారు.

# వక్స్ భూముల సమస్యకు పరిష్కారం చూపూతాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మేడిపల్లి వెలుతురు:**
గత కొన్ని సంవత్సారాలుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరి దిలో ప్రజలు ఎదుర్కోంటున్న వర్ఫ్ బోర్డు భూమి సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపేలా చర్య లు తీసుకుంటామని ముఖ్యమంతి రేవంత్ రెడ్డి అన్నారు. అదివారం నాడు నగరంలోని బషీర్బా గ్ ప్రెస్ క్లబ్లో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వంద రోజులు పూర్తి చేసుకున్న




సందర్భంగా టీ యూడబ్ల్యూజే అద్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ దా మీడియా సమావేశంలో బోడుప్పల్ వర్ఫ్ బ ర్డు భూముల సమస్యపై బోడుప్పల్ వాసి సినియర్ జర్నలిస్టు రాములు కల్కురి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడతూ బోడుప్పల్ వక్స్ బోర్డు సమస్యపై తనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని ఎన్నికలకు ముందే అ సమస్యపై పలు కాలనీల వాసులు వి నతి పత్రాలు కూడా అందించారని త్వరలోనే అధికారులతో నివేధికలు తెప్పించుకుని సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# చిట్యాల కనకదుర్గ ఆలయ నూతన ఛైర్మన్ ఘనంగా సన్మానం

## - సన్మానించిన గౌడ సేన జాతీయ అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్

**రామన్నపేట,(వెలుతురు న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని కనకదుర్గ ఆలయ కమిటీ నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన గౌడ జాతి ముద్దు బిడ్డ మారగొని ఆంజనేయులు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన ను సర్వాయి పాపన్న గౌడ సేన జాతీయ



యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల గణేష్, వీరమళ్ళ రమేష్, నర్సింహ, కల్లూరి శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టా మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.





# పర్మిషన్ పల్లికాయంత.. నిర్మాణం గుమ్మడికాయంత..

## అనుమతులు పొందింది ఒకలా, నిర్మాణం చేసింది మరోలా
## పర్మిషన్ కొంతమేర.. నిర్మాణం ఆకాశమంత..
## నోటీసులేనా?... చర్యలు లేవా?
## అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న టీపీఎస్, ఏసిపి
## ఫిర్యాదు చేసినా పట్టించుకోరా..?
## అక్రమ నిర్మాణాలకు రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారు?..
## మూసాపేట్ సర్కిల్‌లో వింతపోకడలు
## చర్యలు తీసుకోవాలంటున్న సామాజిక కార్యకర్తలు

**మూసాపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని పలువురు భవన నిర్మాణదారులు అనుమతులు కొంతమేర తీసుకుని, నిర్మాణాలు మరోలా చేపడుతూ స్థానిక టౌన్ ప్లానింగ్, మున్సిపల్ అధికారులకు సవాలుగా మారుతున్నారు. దీనికి తోడు మూసాపేట్ సర్కిల్ పరిధిలోని చైన్ మెన్ నుండి జోనల్ కమిషనర్ వరకు (అవుట్ సోర్స్ సిబ్బందిని అడ్డం పెట్టుకుని) పై స్థాయి అధికారులు లక్షల రూపాయాల్లో అక్రమంగా దండుకుంటూ అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారు. పలు పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురించిన ఇదేమని ఎవరైనా ప్రశ్నించినా, ఫిర్యాదులు చేసే ప్రయత్నం చేసినా.. సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ తెలియనట్టు వ్యవహరిస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. మూసాపేట్ సర్కిల్ లో ఎలా అనుమతుల్లేని నిర్మాణాలు చేపడుతున్నారు, వీరికి అండ దండ ఎవరున్నారు, ఎంతమేర దండుకుంటున్నారనే విషయాలతో 'వెలుతురు' తెలుగు దినపత్రిక ప్రత్యేక కథనం.**

**కూకట్‌పల్లి, వెలుతురు:**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషన్ పరిధిలోని పలు సర్కిళ్లలో అనుమతుల్లేని బహుళ అంతస్తుల అక్రమనిర్మాణాలు అడ్డూ అదుపు లేకుండా వెలుస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం అమ్యామాలకు అలవాటు పడిన కొందరు అవినీతి అధికారులు. అక్రమ సెల్లార్ లు, అనుమతుల్లేని అదనపు అంతస్తులు.. ఇలా తమదైన శైలిలో భవన నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు కొందరు లంచగొండి అధికారులు. ఎన్నిసార్లు ఈ అక్రమ నిర్మాణాలపై పలువురు ఫిర్యాదులు చేసినా తమకేమీ పట్టదన్నట్టు వ్యవహరిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు మూసాపేట టౌన్ ప్లానింగ్ అధికారులు. తాజాగా కే పి హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లోని ఫ్లాట్ నెంబర్ 267,లో స్టిల్ ప్లస్ టు, అలాగే భగత్ సింగ్ నగర్ లోని ప్లాట్ నంబర్ 490,లో ఓ వ్యక్తి స్టిల్ ప్లస్ ఫోర్ అనుమతులు పొందాడు.

కానీ ఆ వ్యక్తి నిర్మాణాలు అందుకు భిన్నంగా, నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఫ్లోర్లు వేసి అక్రమంగా సెల్లార్ తవ్వి అక్రమంగా నిర్మాణాలు చేపడు తున్నారు. దీంతో అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి రెండు దఫాలుగా నోటీసులు జారీ చేశారు. అయితే సదరు బిల్డర్ నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఇటీవల అధికారులు ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు అనుమతి జారీ చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డెమోలేషన్ టీం మంది మార్బలంతో అక్కడికి చేరుకొని అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు చర్యలు తీసుకుంటుండగా సదరు బిల్డర్, ఓ అధికారి చరవాణిలోనే సెటిల్మెంట్ చేసుకొని డెమోలేషన్ టీం ను అక్కడినుండి తిరిగి వెంటనే వెళ్లిపోవాలని అనడంతో ఆ అధికారి ఆదేశాలతో ఆక్రమ నిర్మాణాలను కూల్చకుండా తిరిగి వెళ్లడం గమనార్హం. ఇందులో ప్రధానంగా సదర్ బిల్డర్ ఆ అధికారికి లక్షల్లో ముట్టజెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా ఈ రెండు నిర్మాణాల్లో కూడా కొందరు టౌన్ ప్లానింగ్ అవినీతి అధికారులు ఇప్పటికే కొన్ని లక్షల రూపాయలు దండుకొని ఉన్నట్టు స్థానికులు వాపోతున్నారు. ప్రధానంగా ఈ నిర్మాణాలను అంతా తామై నడిపిస్తున్న కొందరు అధికారులు కొన్ని లక్షలు రూపాయలు అక్రమంగా దండుకొని సదర్ బిల్డర్ కి సంబంధించిన అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇకనైనా విజిలెన్స్, యాంటీ కరప్షన్ బ్యూరో, థర్డ్ పార్టీ స్పెషల్ పోలీస్ రంగంలోకి దిగి అవినీతి రూపంలో కూరుకపోయినా టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొందరు సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఎలా రిజిస్ట్రేషన్ చేస్తున్నారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సదర్ సబ్ రిజిస్టర్ వీటిపై దృష్టి సారించి ఈ రెండు నిర్మాణాల్లో జరిగిన జాప్యాన్ని గ్రహించి రిజిస్ట్రేషన్ లు నిలిపివేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### ఔట్సోర్సింగ్ సిబ్బంది కలెక్షన్ ఏజెంట్లా..?

కూకట్ పల్లి జోనల్ కమిషనర్ పరిధిలోని పలు సర్కిల్ ల్లలో తాము నియమించుకున్న ఔట్సోర్సింగ్ సిబ్బందిని పావులుగా వాడుకుంటూ తమ తమ పనులను చక్కా పెట్టుకుంటూ తమ చేతికి అవినీతి సొమ్ము వాసన అంటుకోకుండా వసూళ్లకు పాల్పడుతున్నారు కొందరు అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులు. ఈ తతంగమంతా ఒక సర్కిల్లో జరుగుతున్నది కాదని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ పరిధిలోని అన్ని సర్కిల్లో ఉందని కొందరు వ్యక్తిగత భవన నిర్మాణాలు వాపోతున్నారు. ప్రధానంగా మూసాపేట సర్కిల్లో వెలుస్తున్న బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాల సక్రమణ కోసం వసూళ్లకు పాల్పడే కొందరు అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులు ఏర్పరచుకున్న కవచాలుగా పని చేస్తున్నారు ఇక్కడి ఔట్సోర్సింగ్ సిబ్బంది. సదరు అక్రమ నిర్మాణదారుడు నుండి వసూలు చేసిన సొమ్ములో తాను కొంచెం తీసుకొని మిగిలిన సొమ్మును పై స్థాయి అధికారులకు వాటాలుగా పంపుతున్నట్టు చెప్పడం హాస్యాస్పదం. మూసాపేట సర్కిల్లో నిర్మిస్తున్న నిర్మాణదారులు ఇక్కడి ఔట్సోర్సింగ్ సిబ్బంది మాటలను జవదాటకుండా పాటిస్తున్నారంటే ఇక్కడ అవినీతి ఎంతలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఇకనైనా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత అధికారులు స్పందించి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటారా లేక అందులో మేము భాగమే అని సర్దుకుంటారా వేచి చూడాలి.

# కురుమలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

## నంగునూర్ మండల కురుమ సంఘం అధ్యక్షులు బెదురు తిరుపతి కురుమ
## కురుమ యాదవ కార్పొరేషన్ వద్దు
## ఓన్లీ కురుమ కార్పొరేషన్ ముద్దు

**నంగునూర్ మండలం వెలుతురు మార్చ్17:** ఏదైతే ఇటీవల మంత్రి మండలి ఆమోదించినటువంటి కురుమ యాదవ కార్పొరేషన్ నీ కురుమలందరూ వ్యతిరేకిస్తున్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్న అనాదిగా కురుమ కులస్తులు అందుచేత గురవుతున్నారని రాజకీయంగా ఉద్యోగ పరంగా గొల్ల కులస్తులతో కురుమలను కలుపుతూ అన్యాయం చేస్తున్నారు. ఈ ప్రకారంగా కురుమ కులస్తులు స్వతంత్రంగా ఏ పదవి పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కురుమల వృత్తి గొర్ల కాపర్లు యాదవుల వృత్తి పశు పోషకులుగా వృత్తులు వేరుగా సాంప్రదాయంగా జీవనం కొనసాగిస్తున్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గొల్ల కురుమ భవనం ఏర్పాటు చేసినప్పుడే కురుమలందరు వ్యతిరేకించి కురుమ భవనం వేరుగా నిర్మించుకున్నామన్నారు. ఆల్రెడీ కురుమలు బిసి-బి(11) యాదవులు బిసి డి -(33) లో ఉన్నారు. వివాహ విషయంలోకి వస్తే కూడా ఒకరికొకరు పెళ్లి సంబంధాలు చేశారు.



కలుపుకునే సంప్రదాయం కూడా లేదు ఎవరి కులంలో వారు వేరువేరు గానే సంబంధాలు కలుపుకుంట్టరు. రాజ్యాంగం ప్రకారం కురుమలం వేరు యాదవులు వేరు వేరైనా వారిని మళ్లీ ఒకటిగా చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లయితే కురుమలు మేమందరం కూడా ఎంతగానో నష్టపోతాము అంతేకాకుండా రాన్నున్న రోజుల్లో కురుమ అనే కులం అంతరిస్తుందన్నారు. దయచేసి ప్రభుత్వం ఈ అంశంపై పునరాలోచించి కురుమలకు వేరు యాదవులకు వేరుగా కార్పొరేషన్ ఏర్పాటు చేయగలరని రాష్ట్ర కురుమల అందరి పక్షాన నంగునూర్ మండల కురుమ సంఘం అధ్యక్షులు బెదురు తిరుపతి కురుమ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

# హరితం కాలిపోతోంది ...

## అధికారులు స్పందించి మొక్కలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
## ప్రజాధనం వృధాచేయొద్దంటు గ్రామ ప్రజలు విజ్ఞప్తి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
హరిత తెలంగాణ లక్ష్యంగా గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రతి ఏడాది జూన్ మాసంలో హరితహారం కార్యక్రమాన్ని ఒక పండుగలా గత ప్రభుత్వం నిర్వహించింది. ఈ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొక్కలు నాటించారు. కానీ వేసవి కాలం వచ్చేసరికి పెద్ద ఎత్తున మొక్కలు కాలిపోతుండటంతో వేలాది రూపాయలు మట్టిగారు తున్నాయి. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం పులు మామిడి నుండి లింగంపల్లి వెళ్లే దారిలో ప్రధానరోడ్డుకు ఇరువైపుల ఉన్న మొక్కలు అగ్ని ఆహుతి అవుతూ దర్శనమిస్తున్నాయి. గ్రామాలకు దూరంగా మొక్కలు ఉండటం వల్ల చిన్నపాటి నిప్పురవ్వలు పడిన అప్రమత్తం అయ్యే సరికి మొక్కలు బూడిద అవుతున్నట్లు తెలుస్తుంది. వేసవికాలంలో మొక్కలకు తగిన రక్షణ లేకపోవడంతో హరితహారం మొక్కలు హతమవుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు స్పందించి మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.







## భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం గ్రామ నూతన బూత్ కమిటీ ఎన్నిక

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ సమావేశాన్ని శక్తి కేంద్రం ఇంచార్జ్ దాసోజు వెంకటాచారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ , బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్, పాల్గొని మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోదీని మూడోసారి ప్రధాన మంత్రిగా చేయడం కోసం మన మండలంలోని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని అఖండ మెజారిటీతో గెలిపించి మోడీ మద్దతుగా పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉన్నదిని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

తదనంతరం నూతన బూత్ అధ్యక్షులుగా బర్ల పాండు కురుమ, ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శులుగా: నీళ్ల లింగస్వామి,పసుల శివకుమార్, ఉపాధ్యక్షులు రాచకొండ లింగస్వామి,చెరుకుపల్లి లింగస్వామి, దోనూరు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శులు పెంబర్ల గణేష్ యాదవ్,చెరుకుపల్లి శ్రీశైలం, సభ్యులు వల్లపు నరేష్,అంతటి రవి,బాలగోని శంకర్,పెంబర్ల శ్రీశైలం, కోడూరు కుమార్, తగనంతరం నూతన బూత్ అధ్యక్షులుగా నియ మితులైన బర్ల పాండు కురుమను మండల శాఖ తరపున సన్మానించారు.

## తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్‌కు శుభాకాంక్షలు వెల్లువ

**జహీరాబాద్, 17, ఫిబ్రవరి, వెలుతురు :** తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన యన్. గిరిధర్ రెడ్డిని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం నాడు హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో



కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన యన్. గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపుతూ, నాకు ఈ తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ పదవి రావడం ఆనందంగా ఉందని, నిరంతరం నా జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికీ, తెలంగాణ రాష్ట్రా అభివృద్ధికీ నా వంతు పాత్ర పోషిస్తాను అని వారన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, యన్ యస్.యూ .ఐ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### అల్ ది బెస్ట్.... ఆత్మవిశ్వాసంతో

## పరీక్ష వ్రాయండి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**మీరు చదువుకున్న పాఠశాలకు సిద్దిపేట జిల్లా కు మంచి పేరు తేవాలి**

**ఉపాధ్యాయుల కృషిని మీ అమ్మ నాన్నల ఆశయాలు నెరవేర్చండి**

**"పది" ఫలితాల్లో అగ్రస్థానాన్ని నిలబెట్టాలి**

**10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు...**



**సిద్దిపేట టౌన్, వెలుతురు మార్చ్17:** రేపటి నుండి ప్రారంభం అయ్యే పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ ప్రయివేట్ పాఠ శాలాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నా సిద్దిపేట నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించామని ఇందుకు విద్యా శాఖ యంత్రాంగంతో కలసి సమీక్ష నిర్వహించి అన్ని వసతులు కలిపించామని చెప్పారు మీరు కూడా కష్ట పడి చదివారు మీ కష్టం వృధా కాదు మీ భవిష్యత్తు పునాది పదవ తరగతే అని ఇష్టపడి ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయండి ఉత్తమ ఫలితాలు సాధించి సిద్దిపేట నియోజకవర్గం 100శాతం ఉత్తిర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

**నాగర్ కర్నూల్ వెలుతురు మార్చి 17:**



**నాగర్ కర్నూల్‌లో భారత ప్రధాన మంత్రి శ్రీ గౌరవనీయులైన నరేందర్ మోడీ గారిని కలసిన బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి**

### వంద రోజుల కాంగ్రెస్ పాలనా

# బేష్ అంటున్న ప్రజలు

**కాంగ్రెస్ నాయకులు ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ ఫార్మర్ చక్రధర్ గౌడ్**



**సిద్దిపేట టౌన్, వెలుతురు మార్చ్17:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి వంద రోజులు పూర్తి స్థాయిలో ప్రజలకు పరిపాలన సౌలభ్యం చేసింది. గతేడాది డిసెంబర్ 7వ తేదీన పాలనా పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా వంద రోజుల ప్రగతి నివేదనను రిలీజ్ చేసింది. డిసెంబరు 7న ప్రగతిభవన్ దగ్గర కంచెను తొలగించి తమ ప్రభుత్వ నిర్వహణ తీరుపై సంకేతాలు ఇచ్చే ప్రయత్నం చేసింది. ప్రగతి భవన్ పేరును మహాత్మ జ్యోతిభా పూలే భవన్‌గా మార్చి అక్కడ ప్రజావాణి కార్యక్రమానికి రేవంత్ సర్కార్ శ్రీకారం చుట్టింది. వారంలో రెండు రోజులు ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీక రిస్తూ ప్రజా ప్రభుత్వంగా పేరు తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది.కాగా వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలపైనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్నాళ్లూ ప్రధానంగా దృష్టి పెట్టింది.

అభయ హస్తంలోని 13 కార్యక్రమాల్లో ఐదు పథకాలను వంద రోజుల్లో అమల్లోకి తీసుకొచ్చింది. ప్రజాపాలన పేరుతో గ్రామ పట్టణ సభలు నిర్వహించి ప్రజల దగ్గర నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయంతో పాటు ఇప్పటి వరకు 25 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నట్లు గణాంకాల్లో తేలింది. ఆరోగ్య శ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడంతో పాటు మహాలక్ష్మి పథకంలో 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహజ్యోతి పథకానికి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది.ఇక సొంత స్థలం ఉన్న వారు ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ పథకాన్ని ఈ వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. మహిళలకు నెలకు 2 వేల 500 రూపాయలు, రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు వ్యవసాయ కూలీలకు 12 వేలు వరి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చే రైతు భరోసా కార్యక్రమం త్వరలో అమలు కావాల్సి ఉంది.

ఇళ్లు లేని పేదలకు స్థలం రూ. 5 లక్షలు విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు.. కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఇక ఉద్యోగాల విషయంలో రేవంత్ ప్రభుత్వం ప్రత్యేక నజర్ పెట్టింది. 29 వేల 384 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేసి.. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను సైతం అందించారు. అలాగే సింగరేణిలో 441 మందికి కారుణ్య నియామకాలతో పాటు TSPSC బోర్డును ప్రక్షాళన చేసి.. కొత్త ఛైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీ మహేందర్ రెడ్డిని నియమించింది.

గ్రూప్-1 పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి మరో 563 ఉద్యోగాలతో కొత్త ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11 వేల 62 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేష్ రిలీజ్ చేసింది.

# సమాజ సేవ కోసం చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు

**తూప్రాన్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ ఒడిలో ఒక్కటై**

**చిల్డ్రన్స్ టూ ఉన్నత శిఖరాలకు**

**చిల్డ్రన్స్ స్కూల్ ఫౌండర్ కడిమే వరప్రసాద్ విజయల**

**కృషి ఫలించింది**





















**వెలుతురు, తూప్రాన్, మార్చి, 17:** ఎక్కడికి ఎగిన ఎంత ఉన్నత శిఖరాలకు అధిరోహించిన పోగడరా నీ చధువులమ్మ ఓడి అయిన తూప్రాన్ చిల్డ్రన్స్ హైస్కూల్ ఉన్నతిని యావత్ ప్రపంచ నలుమూలలా వెళ్లి విరిసిన ఖ్యాతిని అంటూ ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి 40 ఏళ్ల తర్వాత ఒక్కటైన శుభ తరుణం లో 3 వేల మంది పూర్వ విద్యార్థుల మధురానుభూతులు వర్ణనాతీతం. ఒక్కరా ఇద్దరా ఏకంగా దాదాపు మూడు వేల మంది నలుభై ఏళ్ల తర్వాత ఒక్కటై చూడ ముచ్చటగా ఒకే వేదిక పై కలిసి విన్నుతనంగా ఏకంగా సమాజ సేవ లో మేము సైతం అంటూ చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలందించాలనే దృడ సంకల్పంతో కొత్త పుంత తొక్కి నూతన అంకాన్ని అద్భుతంగా అహుతుల కర తాల ధ్వనుల మధ్య ఆవిష్కరించారు. ఇందుకు మొదటగా రాష్ట్ర నాయకులు కల్లూరి హనుమంతరావు.

మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ లు లక్ష రూపాయల విరాళం ఇచ్చి శ్రీకారం చుట్టారు. తూప్రాన్ పట్టణం లోని చిల్డ్రన్స్ హై స్కూల్లో 40 వ సంవత్సర పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిల్డ్రన్స్ హై స్కూల్లో చదువుకున్న ప్రముఖ వ్యాపారవేత్త, రాష్ట్ర నాయకులు కల్లూరి హనుమంతరావు, హైదరాబాద్ సిఐ రవికుమార్, మెదక్ జిల్లా ఎంపీపీలపోరం అధ్యక్షులు, శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ లు మాట్లాడుతూ చిల్డ్రన్స్ హై స్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ కోసం తనవంతుగా లక్ష రూపాయల విరాళాన్ని అందిస్తున్నామని హనుమంతరావు ప్రకటించారు. దీనితో స్పందించిన స్కూల్ కరస్పాండెంట్ వరప్రసాదం చారిటబుల్ ట్రస్ట్ కు లక్ష రూపాయల విరాళాలు తన వంతు అందిస్తున్నట్టు ప్రకటించారు. సుమారు 3000 మంది విద్యార్థులు 40 సంవత్సరాలు గా తూప్రాన్ లో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదుగుతున్న వైద్యులు ఉపాధ్యాయులు వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సైంటిస్టులు, ఇంజనీర్లు, ప్రభుత్వ ఉన్నత అధికారులు, సైనికులు, పోలీసులు, ఇలా ఒక్కటేమిటి ఎన్నో ఎన్నెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించిన చిల్డ్రన్స్ స్కూల్ శిష్య బృందం ఒక దగ్గర చేరి పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో పాల్గొని తమ తీపి అనుభవాలను పంచుకున్నారు. సామాజిక విశ్లేషకులు రాష్ట్ర నాయకులు ప్రముఖ వ్యాపారవేత కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలుసుకున్నాములే చదువులమ్మ చెట్టు నీడలో అంటూ గత 40 ఏళ్ళుగా వివిధ విద్యా సంవత్సరాల్లో ఒకే స్కూల్లో చదివిన విద్యార్థులంతా ఒకే చోట చేరి సందడి చేశారు.

ఈ అపూర్వ ఘటనకు తూప్రాన్ పట్టణంలోని చిల్డ్రన్ స్కూల్ వేదికైంది, అపూర్వ విద్యార్థి సమ్మేళనం, ఒకే చోటగా వేదికగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలందించాలని నిర్ణయించామని నిరుపేదలకు ఈ చారిటబుల్ ట్రస్ట్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నలంద కళాశాల ఇంచార్జ్ రవికుమార్, శివంపేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ , వేణుగోపాల్ రెడ్డి, ఇస్లాంపూర్ సంతోష్ రెడ్డి, నాచారం బాదే జయకుమార్, వెంకటేష్, నర్మద సీడ్స్ సందీప్ రావు, సురేష్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి , సంజీవ్ పటేల్, బాలేష్, నేతి నాగేష్ గుప్తా, తాటి విశ్వం, వార్త కుమార్, కొట్టంల ఉపేందర్, మాలే నగేష్ గుప్త, చేపురి వీరేశం గుప్త, దేవత గురు ప్రసాద్ గుప్త, ఎం.డి.ఫిరోజ్, అశ్రఫ్, నేతి శ్రీనివాస్ గుప్త, కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతీ రవీందర్ గుప్త, తోపాటు సుమారు మూడు వేల మంది చిల్డ్రన్స్ స్కూల్ విద్యార్థులు, చిల్డ్రన్స్ హై స్కూల్ ప్రిన్స్ పాల్ శ్రీమతి విజయ వరప్రసాద్, కడిమే మోజెస్, సుజాత మోజెస్ ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యం..

**కమ్మ కార్పొరేషన్ కు ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం..**

**నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ లు వి.జగదీశ్వర్ గౌడ్, బండి రమేష్**

**శేర్లింగంపల్లి వెలుతురు:** కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుక బడిన పేద మధ్య తరగతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం మియపూర్ డివిజన్ ఆల్విన్ కాలనీ చౌరస్తాలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు మనెపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ లు నియోజకవర్గ నాయకులు, ప్రజలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కేబినెట్ మంత్రివర్గ సమావేశంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ బిడ్డల కోసం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నేడు కమ్మ కార్పొరేషన్ కు ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం అన్నారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్, నాయకులు ఇలియస్ షరీఫ్, నాగేశ్వరరావు, కావూరి ప్రసాద్, కొఠారి వెంకటేష్, సత్యనారాయణ, డి.వి ప్రసాద్, రాజేష్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్, సాయి, శ్రీకాంత్, రాంబాబు, వీరంజనేయులు, సాంబశివరావు, పోలిన సుబ్బా రావు చౌదరి, సుంకావల్లి భగవాన్, శ్రీకాంత్, పట్వారీ శశికాంత్, మాజర్, బ్రమయ్య, శ్రీనివాసరావు, రవి, అమర్, కె.ఎల్ నారాయణ,వేమూరి సాంబశివరావు, రవి కుమార్, నాయుడు, శ్రీను, వెంకట్ రెడ్డి, లోకేశ్వ రావు, వెంకట్ రెడ్డి, అశోక్, నరేష్, మహిళలు పార్వతి,శాంతా తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com